విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 13 ఏప్రిల్ 2024 8 పేజీలు

రాష్ట్రానికి నేనే బెస్ట్ డ్రైవర్

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

- గొడ్డలితో బెదిరించాలనుకుంటే ఖబడ్ధార్
- పవన్ నేను రక్షకులుగా ఉంటామని హామీ

విశాలాంధ్ర - కొల్లూరు : రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపాలంటే ఏపీకి తానే బెస్ట్ డ్రైవర్‌ని అని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం బాపట్ల జిల్లా కొల్లూరులో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ చేస్తున్న పరిపాలనను దుయ్యబట్టారు. రాష్ట్రం విడిపోయాక తాను అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తే, ఒక్క అవకాశం అని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మాత్రం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి పాతాళానికి తొక్కారని విమర్శించారు. తన హయాంలో సంక్షేమ పథకాలతో ప్రజలకు చేసిన మేలును వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలపై ధరల భారం పెట్టి కోలుకోలేని విధంగా చేసిందన్నారు. రాక్షస పాలనను చవిచూసిన ప్రజలందరూ నేడు ఆప్రభుత్వ కబంధహస్తాల నుంచి బయటకు వచ్చేందుకు ఎన్నికలు ఎప్పుడా ఎప్పుడా అని ఎదురు చూస్తున్నారని, నెత్తిన పెట్టుకున్న వైఎస్సార్ సీపీ అనే ప్రభుత్వ నిప్పుల కుంపటిని దింపుకోవడానికి ప్రజలందరూ నిచ్చయించుకొని మిగతా 2 లో...

సముద్రతీరాల వద్ద పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర - బాపట్ల : ముస్లిం సోదర,సోదరీమణులు నెల రోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు చేసి వాటిని విరమించి 11న 'ఈద్ ఉల్ ఫితర్' (రంజాన్ పండుగ) జరుపుకున్న మరునాడు సముద్రతీరాలకు వచ్చి స్నానాలు ఆచరించడం ఆనవాయితీగా వస్తున్నది. దీనిని దృష్టిలో ఉంచుకొని శుక్రవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు బాపట్ల జిల్లాలోని సూర్యలంక, వాడరేవు, రామాపురం సముద్రతీరాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సముద్రతీరాలలో గస్తీ తిరుగుతూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిత్యం పర్యవేక్షిస్తు, సముద్రంలో నిర్దిష్ట లోతును దాటి వెళుతున్న వారిని ఎప్పడికప్పుడు అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా హెచ్చరిస్తూ అప్రమత్తం చేశారు. ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేసి,సముద్ర స్నానానికి వచ్చిన యాత్రికులు ప్రశాంత వాతావరణంలో ఆహ్లాద కరంగా గడిపి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేవిధంగా పటిష్ట చర్యలు తీసుకున్నారు.ట్రాఫిక్,పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ సూర్యలంక సముద్రతీరంలో తీసుకున్న భద్రత ఏర్పాట్లను బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై.శ్రీహరి,మెరైన్ సిఐ పవన్ కిషోర్‌లతో పాటు స్వయంగా పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలుసూచనలు చేశారు.

పోలింగ్ ప్రక్రియలో విధులపై అవగాహన ఉండాలి

కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు :

పోలింగ్ ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ తమ విధులపై అవగాహన ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేశారు. అందుకే ఈ దిశగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మాస్టర్ ట్రైనర్లు, మెంటార్లతో శుక్రవారం స్పందన హాలులో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాల్లో వీరు గుర్తించిన అంశాలు, లోపాలు, వాటిని సరిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై అభిప్రాయాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ నెల 5, 7వ తేదీలలో పి.ఓ.లకు, ఏ.పీ.వో.లకు మొదట విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించామని, రెండో విడత శిక్షణ కార్యక్రమం 13,14 తేదీలలో నిర్వహించ బోతున్నామని కలెక్టర్ తెలిపారు. ఓ.పి.ఓ.లకు కూడా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈసారి ఓ.పి.ఓ.లు కూడా రిసెప్షన్ కేంద్రాలకు వచ్చేలా ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ చెప్పారు. అందుకే వారు నిర్వహించాల్సిన విధులపైనా మండల స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. పి.ఓ.లను, ఏ.పీ.ఓ.లను, ఓ.పి.ఓ.లను ఈ దిశగా పూర్తి స్థాయిలో సన్నద్ధం చేసేలా చూడాలని మాస్టర్ ట్రైనర్లను కలెక్టర్ ఆదేశించారు.

ఓటమి భయంతోనే టీడీపీ భౌతిక దాడులు

- వాళ్లవి నీచపు రాజకీయాలు
- దామచర్ల స్థానంలో బాలినేని ఉంటే టీడీపీ కార్యకర్తల చేత క్షమాపణ చెప్పించేవాడు
- బండ బూతులు తిట్టి ఘటనకు కారణమైన మహిళ..టీడీపీకి అమాయకురాలా
- ఎన్నికల కమిషన్ మెప్పు పొందేందుకే పోలీసులు అధికార పార్టీ వారిని వేధిస్తున్నారు
- మీడియా సమావేశంలో చెవిరెడ్డి, బూచేపల్లి, బాలినేని, టీజేఆర్ ధ్వజం

విశాలాంధ్ర - ఒంగోలు :

ప్రజలలో అభిమానం లేక ప్రజల్లోకి వెళితే ప్రజలు తిరస్కరించడంతో, ఓట్లు సంపాదించుకోవటం చేతకాక టీడీపీ వాళ్ళు గొడవలు సృష్టించి ఓట్లు పొందడం కోసం మహిళలను బూతులు తిట్టడంతోపాటు భౌతిక దాడులకు దిగటం మంచి పద్ధతి కాదని ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. నగరంలోని కె బి రెస్టారెంట్లో ఉన్న ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డిని ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, ఎమ్మెల్సీ పోతుల సునీత మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చెవిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అభ్యర్థి పోటీ చేసినప్పుడు వారి కుటుంబ సభ్యులు ప్రచారం చేయటం ఆనవాయితని అన్నారు. ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు, కూతురు సమానురాలు అయినా కావ్య ప్రచారం చేస్తుంటే ప్రజలలో మంచి స్పందన వస్తుంటే చూస్తూ ఓర్వలేని, టీడీపీ వాళ్ళు భౌతిక దాడులకు దిగడం సమాజంలో మంచిది కాదన్నారు. బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సోదరి కావ్య ఎన్నికల ప్రచారం చేస్తుంటే ప్రజలలో మంచి స్పందన వస్తుంది అది చూసి ఓర్వలేక టీడీపీ వాళ్ళు భౌతిక దాడులకు దిగుతున్నారని అని అన్నారు. పోలీస్ భార్య అయి ఉండి ఇలాంటి బాష వాడడం మంచిది కాదన్నారు. వాలంటీర్‌కి క్షమాపణ చెప్పాలని, అలాగే కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలని, మహిళపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ ఒంగోలులో బాలినేని హవాని చూడలేకే దామచర్ల ఇటువంటి నీచపు రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా ఒంగోలు నగర వాసులకు 25వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చిన ఘనత బాలినేనిది అన్నారు. ఒంగోలు అభివృద్ధిపై తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మెప్పు పొందిందుకే అధికారులు అధికార పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ వాళ్ళు చెప్తున్నా అబద్దాలను నమ్మి ఎస్పీతో పాటు పలువురు అధికారులను మార్చారని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పోతుల సునీత పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో చతికిల పడ్డ ఉప్పుగుండూరు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఇంటర్ ఫలితాల్లో ఉప్పుగుండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అతి తక్కువ మంది ఉత్తీర్ణత సాధించి వెనుకంజలో ఉంది. శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 60 మంది హాజరు కాగా కేవలం 20 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు సైతం 60 మంది హాజరు కాగా 25 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కెవీ రంగనాయకులు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంత తక్కువ ఉత్తీర్ణత సాధించడం పట్ల కళాశాల అధ్యాపకుల తీరుపై గ్రామస్తులు పెదవి విరుస్తున్నారు.

జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించిన బొట్టుకు రమేష్

విశాలాంధ్ర-కురిచేడు : జనసేన పార్టీ జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యుడు పసుపులేటి చిరంజీవి చొరవతో కురిచేడు పట్టణ జనసేన పార్టీ కమిటీ అధ్యక్షులు మూలకాల సుబ్బారావు ఆధ్వర్యంలో పాత పోలీస్ స్టేషన్ సమీపాన కురిచేడు మండల జనసేన పార్టీ కార్యాలయమును శుక్రవారం దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ మాజీ ఇన్చార్జి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్టుకు రమేష్ బాబు కార్యాలయమును ప్రారంభించారు. ఈ సందర్భంగా బొట్టుకు రమేష్ బాబు కురిచేడు మండలం జనసేన పార్టీకి కంచుకోట అని గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కురిచేడు మండలంలో జనసేన పార్టీ సత్తా చాటిందని ఈ సందర్భంగా అన్నారు. నూతన నియోజకవర్గ ఇన్చార్జి గరికపాటి వెంకట్ని ఆహ్వానించి వారి చేతుల మీదుగా పట్టణ కార్యాలయమును ప్రారంభించి పార్టీని ముందుకు తీసుకుపోతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో దర్శి నియోజకవర్గానికి తెలుగుదేశం జనసేన బిజెపి కలయికతో ఉమ్మడి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీకి చెందిన గొట్టిపాటి లక్ష్మీని అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సింగంశెట్టి వెలుగొండయ్య కోరంగి అయ్యప్ప మామిడాల నరసింహారావు పెనుగొండ నరసింహారెడ్డి షేక్ ఇమామ్ సాహెబ్ కుందా మాణిక్యం మాతంగి సాయికుమార్ అబ్బురికల విజయకుమార్ షేక్ మీరావలి షేక్ ఖాసిం బొమ్మతోటి చెన్నారావు షేక్ పీరు సాహెబ్ షేక్ హుస్సేన్ ఆవులమంద వెంకటేష్ సెగ బండి వెంకట్ యాదాల నరేష్ వరికూటి నాగయ్య పసుపులేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

విశాలాంధ్ర-గిద్దలూరు : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాపులు (బలిజ) అందరు కలిసికట్టుగా పనిచేసి వైఎస్సార్సీపీ విజయానికి కృషి చేయాలని గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం గిద్దలూరు టౌన్ రంగారెడ్డి పల్లె రూట్‌లో ఉన్న ఎమ్మెల్యే కంటైనర్ కార్యాలయం నందు పలువురు బలిజ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బలిజ ఆత్మీయ సమావేశంలో కుందూరు నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు వైఎస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

వెలిగండ్ల కేజీబీవీలో విద్యార్థినిలు ఫెయిల్

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రెండో సంవత్సరం ఫలితాలు శుక్రవారం విడుదల కాగా వెలిగండ్ల కస్తూర్బా జూనియర్ కళాశాలలో చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థులు 19 మందికి గాను అందరు విద్యార్థినులు ఫెయిల్ అయినారని ద్వితీయ సంవత్సరం నలుగురు విద్యార్థులకు గాను నలుగురు విద్యార్థులు ఫెయిల్ అయినట్లు కళాశాల ఎస్ఓ శ్రీరాం సుశీల తెలిపారు.

జగనన్న పాలనలో కుల మతాలకతీతంగా సంక్షేమం

హనిమిరెడ్డి

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్రంలో కులమతాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమం అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొనిదెన పంచాయతీ పరిధిలోని గంగపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన చిన్న హనిమిరెడ్డికి మహిళలు పూలతో స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వృద్ధులు మహిళలు యువకులను ఆప్యాయంగా పలకరిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలవేళ చంద్రబాబు నాయుడు ఎన్ని హామీలైన ఇస్తారని వాటిని నమ్మి ప్రజల మోసపోవద్దన్నారు. నాడు వాలంటరీ వ్యవస్థ పై తప్పుడు ప్రచారం చేసి నేడు అధికారంలోకి వస్తే వాలంటీర్లకు రూ.10 వేలు ఇస్తానని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి ప్రచారాలని ప్రజల నమ్మాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికలలో జగనన్నను ఎదుర్కొనే ధైర్యం లేక ప్రత్యక్ష పార్టీలు కూటమిగా వస్తున్నారని కేవలం అధికార దాహంతో కూటమిగా ఏర్పడ్డారు తప్ప ప్రజలకు మంచి చెయ్యాలనే ఆలోచన లేదన్నారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను బాపట్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి నందిగాం సురేష్‌ను గెలిపించేందుకు ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముద్దపాటి చంద్రశేఖరరావు (శంకరన్న) సంతమాగులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచపు సుబ్బాయమ్మ రాఘవరావు, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, కొనిదెన గ్రామ సర్పంచి తన్నీరు లేపాక్షి విష్ణు, సర్పంచులు జూపల్లి రాఘవరావు, ఏల్చూరి శివపార్వతి హరిబాబు, వసల అంజలి నాగేశ్వరరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి, మంచాల శ్రీనివాస్ రెడ్డి, ఏల్చూరి రవీంద్రబాబు, కె.శంకర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రానికి నేనే బెస్ట్ డ్రైవర్

(మొదటిపేజీ తరువాయి)

అవకాశం కోసం వేచి ఉన్నారన్నారు. గత ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ముద్దులు, నెత్తిన చేతులు పెట్టిన జగన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చాక పిడిగుద్దులు గుద్దుతున్నాడని విమర్శించారు. తాను, జనసేన అధినేత పవన్‌కళ్యాన్ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పర్యటించిన సమయంలో గోదావరి గర్జించిందని, ప్రజలు పోటెత్తి టీడీపీ, జనసేన, బీజేపీల కూటమికి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తానకు అధికారం కొత్తకాదని, 14 ఏళ్ళ ముఖ్యమంత్రిగా, 15 ఏళ్ళ ప్రతిపక్ష నేతగా ఉన్న నాకు రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకువెళ్లడం వెన్నతోపెట్టిన విద్య అన్నారు. తాను రాష్ట్ర ప్రజల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపిస్తుంటే, సైకో సీఎం జగన్ మాత్రం ప్రజావేధికతో కూల్చివేతలు మొదలుపెట్టి రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారన్నారు. రైతుల శ్రేయస్సు కోసం తాను పట్టిసీమను నిర్మించి రెండు పంటలకు సంవృద్ధిగా సకాలంలో నీటిని అందించానని, అయితే సైకో జగన్‌మాత్రం తాను నిర్మించిన పట్టిసీమను వాడి రైతులను ఆదుకోకపోగా, తన హయాంలో 74 శాతం పూర్తిచేసిన పోలవరం ప్రాజెక్టును సైతం గోదావరిలో ముంచేశాడని విమర్శించారు. తాను తిరిగి అధికారంలోకి వచ్చాక పోలవరంను పూర్తి చేయడంతోపాటు, నదులు అనుసంధానం చేయడం ద్వారా ఏడాదికి మూడు పంటలకు రైతాంగానికి నీరు అందజేస్తానని హామీ ఇచ్చారు. తాను ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థికంగా ఎంతో లబ్ది చేకూరడంతోపాటు, ఇంటిలో ఎంతమంది బిడ్డలుంటే అంతమంది బిడ్డలకు ఏడాదికి రూ.15 వేలు చొప్పున అందజేస్తానన్నారు. రైతులకు తన ప్రభుత్వ హయాంలో పంటల భీమా ఉండేదని, కానీ వైఎసీపీ ప్రభుత్వంలో రైతులను గాలికి వదిలి సైకో సీఎం వ్యవసాయ రంగాన్ని గాలికొదిలేశారని విమర్శించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తానని, ఆడబిడ్డలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తానని హామీ ఇచ్చారు. తాను ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు తోడు జనసేన అధినేత పవన్‌కళ్యాన్ మరో నాలుగు పథకాలు పెట్టాలని సూచించారని దానికి సైతం తాను ఒప్పుకున్నానన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస పాలనను అంతమొందించడానికి తాను, పవన్‌కళ్యాన్‌లకు తోడు కేంద్రంలో బీజేపీ కలసి కట్టుగా ముందుకు వెళుతున్నామని ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

గొడ్డలితో రాష్ట్రాన్ని బయపెట్టలనుకుంటే ఖబడ్దార్

ప్రజలు వైసీపీకి ఎందుకు ఓటేయాలని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. బాబాయ్‌ని చంపినందుకు ఓటేయాలా? గొడ్డలి వేటు వేసినందుకు ఓటేయాలా అని ప్రశ్నించారు. అందుకే జగన్‌ను ఓడించడానికి వైనాట్ పులివెందుల, వైనాట్ కడప అనే కార్యచరణతో ముందుకు వెళుతున్నామని ప్రకటించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని లేకుండా చేస్తానని ప్రగల్భాలు పలుకుతున్న జగన్ తాతలు, తండ్రులు దిగివచ్చినా అది సాధ్యపడదన్న విషయాన్ని గమనించాలని హెచ్చరించారు. గొడ్డలి ఒకటి పెట్టుకొని గొడ్డలితో బెదిరించి ఓట్లు వేయించుకోవాలని జగన్ ఉన్నాడని, కడపలో వైసీపీకి వ్యతిరేఖంగా ఓటు వేస్తే గొడ్డలి ఎక్కడ పచ్చి పడుతుందో అన్న భయంలో ప్రజలు ఉన్నారన్నారు. రాష్ట్రాన్ని సైతం అదే తరహాలో గొడ్డలితో బయపెట్టాలని చూస్తున్నారని, అలా ప్రజలను బయపెట్టాలనుకుంటే ఖబడ్దార్ తాను, పవన్‌కళ్యాన్ వారిని కాపాడి రాక్షస పాలనను అంతమొందించడానికి ఉన్నామన్న సంగతి మరువరాదని హెచ్చరించారు. వలంటీర్లను సైతం బయపెట్టి రాజీనామాలు చేయిస్తున్నారని, వలంటీర్లు బయపడి రాజీనామాలు చేయాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజలందరూ ప్రజాపక్షాన నిలిచే టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వానికి అండగా ఉండి వైసీపీని రాష్ట్రం నుంచి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లా జెడ్పీ చైర్పర్సన్ హెనీ క్రిస్టీనా, ఆమె భర్త కత్తెర సురేష్‌లు వైఎస్సార్ సీపీని వీడి చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకొని ఆపార్టీలో చేరారు. వేమూరు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనందబాబు, బాపట్ల ఉమ్మడి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని ఆయన ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు నన్నపనేని రాజకుమారి, ముమ్మనేని వెంకటసుబ్బయ్య, కొల్లూరు మండల నాయకులు మైనేని మురళీకృష్ణ, కనగాల మధుసూదన్‌ప్రసాద్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఊస రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మీకు సేవకునిగా సేవలు చేస్తాను

ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-కురిచేడు : దర్శి నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా బూచేపల్లి కుటుంబం ప్రజలకు సేవ చేసుకుంటూ నాని మా కుటుంబం నమ్మకంతో సీఎం జగన్మోహన్ రెడ్డి దరిశి ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి నాకు అవకాశం కల్పించాలని రాబోవు సార్వత్రిక ఎన్నికలలో అత్యంత మెజార్టీతో నన్ను ఒంగోలు పార్లమెంటు వైఎస్ఆర్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి కోరారు. శుక్రవారం గుంతక వెంకటసుబ్బయ్య కళ్యాణ మండపం సమీపంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఒంగోలు పార్లమెంటు వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అలాగే జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి బూచేపల్లిశివప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. వీరికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలమాలతో గజమాలతో సత్కరించారు. అనంతరం సమావేశంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ నేను ఎంపీగా గెలిచినా ఒక సామాన్య కార్యకర్తగా ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి పనిచేస్తానని హామీ ఇచ్చారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి నాకుగత 38 సంవత్సరాలనుండి అనుబంధం ఉందని ఈ బంధముతోనే నాకు జగన్మోహన్ రెడ్డి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా నాకు అవకాశం ఇవ్వటం జరిగిందని ఈ నమ్మకాన్ని నేను నిలబెట్టుకొని ప్రజలకు సేవ చేస్తానని తెలియజేస్తూ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు సేవకుడునై సేవలు చేస్తానని ఈ సందర్భంగా తెలియపరిచారు.

దద్దాల నారాయణను గెలిపించండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : వైయస్ఆర్ సీపీ అభ్యర్థి కనిగిరి ప్రాంత వాస్తవ్యులు దద్దాల నారాయణ యాదవ్‌ను గెలిపించాలని ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరపతిరెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని హుస్సేన్ పురం, బల్లవరం, మొగులూరు పంచాయతీలలో వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ గెలిపించాలని ఆయన సతీమణి దద్దాల మంజు భార్గవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను నాయకులతో సంబంధం లేకుండా నేరుగా మీ ఇంటి వద్దకే మనందరి ముఖ్యమంత్రి జగనన్న తీసుకువచ్చారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా అటువంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టలేదని అన్ని వర్గాలకు సమాన ప్రాతిపదినా పథకాలను అందించారని అన్నారు హుస్సేన్ పురం పంచాయతీలో పద్మాపురం ఉన్నదున మంజు భార్గవ్ అని ఏ విధంగా అయితే ఎన్నికలలో ఏకగ్రీవం చేసుకున్నారో అదే విధంగా దద్దాల నారాయణ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామన మహాలక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప, మాజీ జెడ్పిటిసి రామన్న తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు కాకర వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, చిలకల కోటేశ్వరమ్మ, జిల్లాపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, దాదా సోమయ్య, పాణ్యం మురళి, మహేంద్ర రమణారెడ్డి పాల్గొన్నారు.

మజ్జిగ, తాగునీటి చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న సెంటర్లో కొనకనమెట్ల మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత చలివేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో సుగుణమ్మ ప్రారంభించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున కార్యాలయాలకు వచ్చేది వారి దాహార్తి తీర్చేందుకు ఉచితంగా చలివేంద్ర ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏపీఎం గోపాలకృష్ణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి ఆదేశాలు మేరకు ఉచిత చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు మజ్జిగ సాయంత్రం వరకు మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. కార్యాలయాలకు వచ్చేవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జాతీయ బుద్ధిస్టు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా ఎడ్లూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండల కేంద్రమైన సంతనూతలపాడు గ్రామానికి చెందిన ఎడ్లూరి నాగేశ్వరరావును జాతీయబుద్ధిస్టు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా నియామకం చేయటం పట్ల హర్ష వ్యక్తం చేశారు. వీరు గతంలో బుద్ధిస్టు సొసైటీ ప్రకాశం జిల్లా కన్వీనం ఇంచార్జ్‌గా పని చేశారు. ఆ తరువాత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పని చేశారు. వీరు45 ఏళ్ల క్రితం అంబేద్కర్ యువజన సంఘం స్థాపించి ఇప్పటికీ ఆ సంఘాన్ని నడుపుతూ అంబేద్కర్ ఆశయాల బాటలో సంఘాన్ని నడిపిస్తూ నడుచుకుంటూ ఉన్నారు. ఈ సేవలను గుర్తించిన అంబేద్కర్ స్థాపించిన బుద్ధి స్టు సొసైటీ ఆఫ్ ఇండియా వారు జాతీయ స్థాయిలో ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా తీసుకోవటం జరిగిందని ఈ సందర్భంగా ఎడ్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూనాకు ఈ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర బిఎస్ ఐ అధ్యక్షులు వై హరిబాబు జాతీయ అధ్యక్షులు చంద్రబోధి పాటీల్‌కు కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-దర్శి : జనసేన భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా ఓటు వేసి గెలిపించాలని టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శుక్రవారం దర్శి నగర పంచాయతీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని అన్నారు. ప్రతి ఇంటి వద్ద ఘన స్వాగతం పలుకుతూ హారతులతో మహిళలు ఆదరిస్తున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి దర్శి నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని దర్శి లో మెరుగైన వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. నిర్లక్ష్యంగా గురైన ఐటిడిఆర్ ఇండియన్ డ్రైవింగ్ స్కూల్, తిరిగిప్రారంభిస్తామని చెప్పారు. అదేవిధంగా అన్ని గ్రామాలకు శుద్ధ జలాలు అందించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. నెదర్లాండ్ 40 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన ఫైల్ పైపులైన్లతోనే ప్రజలు తాగునీటి కష్టాలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టగానే ప్రతి ఇంటికి త్రాగునీటి కొళాయిలను అందిస్తామని దర్శి ప్రజలకు హామీ ఇచ్చారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను పథకాలను ప్రజలకు వివరిస్తూ చంద్రబాబు అండ రాష్ట్రానికి ప్రజలకు వివరించారు. దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే 2014 నుండి 2019 లోపే నని ఆ తర్వాత అభివృద్ధిని మరిచి దోచు దాచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారం శెట్టి పిచ్చయ్య, మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు, దిరిశాల వెంకట్రావు, దిరిశాల రామకృష్ణ, రెడ్డి మాసు రాఘవులు, వెలనాటి స్వాములు, రెడ్డి మాస్ శ్రీనివాసరావు, నెలకుర్తి మాల్యాద్రి, నెలకుర్తి రమణమ్మ, పారగాలయ్య పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సామాజిక మార్పు కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్

రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సామాజిక మార్పు కోసం తన జీవితాన్ని దార పోసి శక్తివంచన లేకుండా కృషి చేసిన మహనీయుడు, ఆధునిక వైతాళికుడు డాక్టర్ అంబేద్కర్ అని, అటువంటి మేధావి అడుగు జాడల్లో నేటి యువతరం ముందుకు నడవాలని అటువంటి మహనీయుని సేవలు భారతావనిలో నేడు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు అన్నారు. శుక్రవారం యూనివర్సిటీ సమావేశపు హాలులో ఏకేయూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి రాజ మోహన్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఎం. అంజి రెడ్డి అనుమతితో ముంద స్తుగా ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ కుల నిర్మూలన కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని, ఆయన గొప్ప తాత్విక వేత్త అని పేర్కొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని సూరవరపల్లె గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన కాపు,యాదవ,ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కోయా శతీష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో మాజీ వాలంటీర్లు ఒంటెల వీరాంజనేయులు, గోపికృష్ణ, ఒంటెల వేణుబాబు, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, కంచు గోపి,రాజేష్, తోటగణపతి, మెట్టెల లింగయ్య, మందలపు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి,రాయపాటి సీతయ్య, గుదే తారక రామారావు,కనపర్తి నాగేశ్వరరావు, కొరటాల వంశీకృష్ణ, నర్రా చంద్రశేఖరరావు సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ, కొండల రాయుడు, సతీష్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయభేరీగా వేగేశన ప్రచారం

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పెదపులు గువారి పాలెంలో గ్రామంలో తెలుగు దేశం సంకీర్ణ కూటమి చేపట్టిన ప్రచారంలో భాగంగా ప్రజలు, అభిమానులు, కార్య కర్తల నుండి విశేష స్పందన లభించింది. అదేవిధంగా కట్ట వారి, మరికట్టవ, నర్రావారిపాలెం, తుమ్మలపల్లి గ్రామాలలో ప్రచారం సాగింది. అడుగడుగునా అభిమానుల జయ, జయ ధ్వానాలతో ప్రచారం విజయోత్సవాన్ని తలపించింది. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ పెదపులుగువారిపాలెం అంటే తన సొంతూరితో సమానమన్నారు.ఓరు గంటి రెడ్లు అధికంగా ఉన్న ఈ ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు.తన సొంత నిధులతో రవాణాకి అయ్యే అయిదు రూపాయల్ని మాత్రమే తీసుకుంటూ ఈ ఊరి ప్రజల దాహార్తిని కొన్నేళ్లుగా తీరుస్తుంటే,ఎమ్మెల్యే కోన రఘుపతి దీన్ని కూడా రాజకీయం చేయడమే కాకుండా నాపై విమర్శలు చేశారన్నారు. నాది పెట్టే చెయ్యే గాని సహాయాన్ని, సేవను రాజకీయం చేయాల్సిన అవసరం తనకు లేదన్నారు.తన ఫ్యాక్టరీలను మూసివేస్తే, వాటిని మళ్లీ తెరవడానికి నరేంద్ర వర్మ ఆస్తులను అమ్ముకోవలసి వస్తుందని కోన రఘుపతి చెప్పిన మాటలకు బదులిస్తూ అవసరమైతే ప్రజలకోసం తన ఆస్తుల్ని అమ్ముకోడానికైనా సిద్ధమేనన్నారు.కోన రఘుపతిలా వాడు,వీడు అని పిలిచే సంస్కారాన్ని నా తల్లి దండ్రులు నాకు నేర్పలేదన్నారు. చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఓరుగంటి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. సైకిల్ గుర్తుకి ఓటేసి సంకీర్ణ కూటమిని గెలిపించాలని నరేంద్ర వర్మ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమం సాగాలంటే జగనన్న రావాలి : కరణం గీత

విశాలాంధ్ర - చీరాల : సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ జగనన్న రావాలని, చీరాల అభివృద్ధి చెందాలంటే కరణం వెంకటేష్ గెలవాలని కరణం గీత,గోరంట్ల సుధారాణి అన్నారు.శుక్రవారం చీరాల మునిసిపాలిటీ 9వ వార్డులో చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కి మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయవలసిందిగా గడప గడపకు వెళ్లి కరణం గీతా,గోరంట్ల సుధరాణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలన్న పేద ఇళ్లల్లో మరింత వెలుగులు నిండాలన్న మళ్ళీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి గెలవాలన్నారు. చీరాల ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబుకి తమ అమూల్యమైన ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని,బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, గొర్రెముచ్చు సోని,గోలి జగదీష్, గొర్రెముచ్చు రాజేష్,మల్లెల మేరీ,10వ వార్డు కౌన్సిలర్-క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు, గోలి స్వాతి రవి ఉన్నారు.

నీటి సమస్య నివారణకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-పర్చూరు: గ్రామాలలలో నీటి సమస్య నివారణకు చర్యలు చేపట్టాలని బాపట్ల ఆర్డీఓ గంధం రవీందర్ అధికారులకు సూచించారు. మండలంలోని వీరన్నపాలెం, పోతుకట్ల, రమణాయపాలెం, చెరుకూరు గ్రామాలలోని ట్యాంక్‌లను, చెరువులను పరిశీలించారు. నీటి సరఫరా విభాగం అధికారులతో కలసి సాగర్ నీటితో చెరువులను నింపాలని తెలిపారు. వీరివెంట తహశీల్దార్ సుబ్బయ్య, కార్యదర్శి కొసనా సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

టీడీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి అశోక్‌రెడ్డి కృషితోనే సాధ్యమని ఎన్నికల ప్రచారంలో భాగంగా కొమరోలు పట్టణంలో ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెల ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతీ నెల 1500, తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతీ విద్యార్థికి యేటా 15 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యేటా ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని అన్నీ వర్గాలకు లబ్ది చేకూరుస్తాయన్నారు. గిద్దలూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో, స్థానికంగా నివాసం ఉండే ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి మరియు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసులరెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల టీడీపీ , జనసేన, బీజేపీ నాయకులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

18న బూచేపల్లి నామినేషన్

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఉదయం 10 గంటలకు శాసనసభ అభ్యర్థిగా నామినేషన్ వేసున్నట్లు చెప్పారు. కార్యాలయం వద్ద నుండి భారీ ర్యాలీగా స్థానిక గడియార సముద్రం చేరుకుని తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేసున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ముండ్లమూరు ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ కే పూర్ణచంద్రరావు తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 66 మంది విద్యార్థులకు గాను 32 మంది ఉత్తీర్ణులయ్యారు. 49 శాతం నమోదయింది. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో గండి నాని 470 కి గాను 463 మార్కులు, బైపీసీలో దాసరి క్రిస్టీల 440 గాను 413 మార్కులు, సీఈసీ లోజీనుపల్లినాగ నిర్మల కుమార్ 500 గాను 408 మార్కులు సాధించాడు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 47 మంది విద్యార్థులకుగాను 35 మంది ఉత్తీర్ణులయ్యారు.75 శాతం నమోదయింది. ఎంపీసీలో జమ్మలమూడి త్రివేణి1000 గాను 915 మార్కులు, బైపీసీలో దాసరి ఆ షానిర్మల 1000 గాను 837 మార్కులు, సీఈసీ లో చింత కాయల వెంకట శివలక్ష్మి 1000గాను861 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కే పూర్ణచంద్రరావు తెలిపారు.

బాధ్యతగా పనిచేయండి..గెలుపు మనదే

ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

విశాలాంధ్ర-దర్శి : వైసిపి కార్యకర్తలు నాయకులు బాధ్యతగా పని చేయాలని అప్పుడు గెలుపు మనలను వరిస్తుందని ఒంగోలు పార్లమెంటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైసీపీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఇంటి వద్ద దర్శి మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలకు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బూచేపల్లి కుటుంబంలో నేను రెండో కొడుకుని ఆ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. రాష్ట్రమంతా అనేక కార్యక్రమాల్లో పర్యటించిన పర్యటించానని దర్శి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన ఎక్కడ చూడలేదని ఆయన అన్నారు 36 సంవత్సరాలు నుండి వైఎస్ఆర్ కుటుంబ సమేత సంబంధాలు ఉన్నాయని చెప్పారు ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని సభాముఖంగా తెలిపారు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రమంతా తిరిగి వారికి నివేదిక అందించానని అన్నారు నా చంద్రగిరి నియోజకవర్గంలో కథ ఐదేళ్ల పాలనలో 972 కోట్లతో 5096 అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు కార్యకర్తల విలువ తెలిసిన ఏ రాజకీయ నాయకుడైన వారి పట్ల విశ్వాసంతో పని చేస్తారని ఒంగోలు పార్లమెంటు పోటీ చేయడమే కాదని ఒంగోలులోని నివాసం ఉంటూ ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తారని అన్నారు. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో మాకు రాజకీయ స్థానం కల్పించిందని ప్రజాసేవ చేస్తామని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ మాట్లాడుతూ మా కుటుంబం సుపరిచితమని పేర్కొన్నారు దర్శి మరో నియోజకవర్గానికి వెళ్లాలని అధిష్ఠానం సూచించినప్పటికీ దర్శి నియోజకవర్గం ప్రజలతోనే ఉన్నాయని అక్కడే పోటీ చేస్తారని చెప్పడం జరిగిందని తెలిపారు. ఎంపీ అభివృద్ధి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మృదుస్వభావేని పార్టీలు కచ్చితంగా ఆయన పనిచేసే వ్యక్తిని వైయస్సార్ కుటుంబానికి రాయల్ గా ఉన్న వారికి స్థానం ఉంటుందని పోచేపల్లి కుటుంబం దర్శి నియోజకవర్గంలో అన్ని వర్గాలకు అండగా ఉండి నేను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా అన్నారు. నాకు పదవులు ముఖ్యం కాదు అమ్ముకున్న వారికి అండగా ఉంటాను గెలిచిన ఓడిన దర్శి లోనే పోటీ చేస్తారని కరాకండిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు శాసనసభ్యులు పీజేఆర్ సుధాకర్ పలు దర్శి నియోజకవర్గం వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో తాలుకా ఫస్ట్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ప్లస్ 2కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో యంపీసీలో తాలుక ఫస్ట్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కదిరి బాబురావు అగ్రికల్చర్ అండ్ హార్టికల్చర్ కళాశాల కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కళాశాల డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు విద్యార్థులను అభి నందించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 447 మార్కులు 95.1శాతం మార్కులు సాధించిన గోగు మహాలక్ష్మి ప్రథమ స్థానం సాధించగా బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 403 మార్కులు 91.6శాతం మార్కులు సాధించిన కానగారి రేవతి ప్రథమ స్థానం సాధించింది. ఎంపీసీ విభాగంలో లక్కీ పోగు అజిత 393 మార్కులు, జొన్నలగడ్డ జ్యోతి 355 మార్కులు సాధించి వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. అదేవిధంగా బైపీసీ విభాగంలో 382 మార్కులు సాధించిన లక్కీ పోగు అఖిల ద్వితీయ స్థానం సాధించింది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 802 మార్కులు సాధించిన జి.గురు వెంకట్, బైపీసీ విభాగంలో కువ్వారపు స్వాతి 658 మార్కులు, తాతపూడి నయోమి 627 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాలకు మంచి పేరు సాధించి పెట్టిన విద్యార్థిని, విద్యార్థులను, అధ్యాపకులను పార్థసారథి, ఇరగని చలపతిరావు అభినందించారు

100 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో శుక్రవారం విజయవాడలో వివిధ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న కనిగిరి ప్రాంత వాసుల సమావేశం కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని నివాసంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కుమారులు జయసింహారెడ్డి, బైరెడ్డి జయరామిరెడ్డి, మేరు బోయిన గంగరాజు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దారపనేని చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరినారు. పార్టీలో చేరిన వారందరికీ జయసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీలు చెనికల పెద్ద మాలకొండయ్య, చెనికల వెంగమ్మ, కొండయ్య,చిన్న మాల కొండయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, చెనికల బ్రదర్స్, నూతంగి నారాయణ, నరసింహారావు, లక్ష్మీనారాయణ, సూరి, మానం మల్లికార్జునరావు బ్రదర్స్, మాజీ సర్పంచ్ దారావనేని జనార్ధన్ రావు, జగదీష్, హేమంత్, దబ్బు గొట్టు బ్రదర్స్, బొడ్డు సుధాకర్ రావు బ్రదర్స్, ఇండ్ల చెరువు వెంకటయ్య బ్రదర్స్, అద్దంకి తిరుపాలు బ్రదర్స్, మానం వెంగళరావు (రెడ్డి) యల్లావుల చిన్న కొండయ్య బ్రదర్స్, మిరియం సుబ్బరాయుడు బ్రదర్స్, పొన్నెబోయిన కుటుంబ సభ్యులు, భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలి

విశాలాంధ్ర-పామూరు : పేద బడుగు బలహీన వర్గాలకు అండజేస్తున్న సంక్షేమ పథకాలు కొన సాగాలంటే జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఎంతైనా ఉందని కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ సతీమణి మంజు భార్గవి, ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని డివి పాలెంలో కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో కులాలకు మతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను ఇవ్వడం జరిగిందన్నారు. రెట్టింపు సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే రాబోయే ఎన్నికలలో వైసీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ భాషా, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడ వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడ రాంబాబు, కోఆప్షన్ షేక్ నాయబ్ రసూల్, గట్ల విజయభాస్కర్ రెడ్డి, జెసిపి కన్వీనర్ గయాజ్, అంబటి కొండారెడ్డి, ఎంపీటీసీ అబ్దుల్, యాట రాఘవేంద్ర, జొన్నలగడ్డ గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

36 ఏళ్లుగా వైఎస్ కుటుంబంతోనే...ప్రయాణం

ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి

విశాలాంధ్ర-దొనకొండ: వైఎస్ రాజారెడ్డి, రాజశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి వరుసగా మూడు తరాలతో 36 ఏళ్ళుగా ఆ కుటుంబంతో ఉండి నమ్ముకున్న కార్యకర్త చేయి ఎన్నడూ విడవకూడదనే విషయాన్ని తెలుసుకున్నట్లు వైసీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి తెలిపారు. స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకరబాబు సభాధ్యక్షతన భాస్కరరెడ్డి పరిచయ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి పాల్గొన్నారు. భాస్కరరెడ్డి మాట్లాడుతూ 2014, 2019లో జగన్‌మోహన్‌రెడ్డి తాను పుట్టిన చంద్రగిరి నుండి పోటీ చేయమన్నప్పుడు జగనన్నను చూసి ఓటు వేయమని మాత్రమే అడిగానన్నారు. 5 ఏళ్ళల్లో రూ.972 కోట్లు నిధులు తెచ్చి 5096 పనులు పూర్తి చేసి పుస్తకం అచ్చు వేసి మరి ప్రతిపక్షానికి సవాలు చేసినట్టు తెలిపారు. ఇచ్చిన మాట మీద నిలబడే వ్యక్తి మన జగనన్న అని, 2019 ఎన్నికల హామీలు 99 శాతం నేరవేర్చారన్నారు. మీకు కష్టం వస్తే ముందు తాను ఉంటానంటూ శివప్రసాదరెడ్డి తెలిపారు. జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ మాట్లాడుతూ 20 ఏళ్ళుగా తమ కుటుంబాన్ని ఆదరిస్తున్న ప్రజలను మరిచిపోమని, ఎంపీగా భాస్కరరెడ్డిని, ఎమ్మెల్యేగా తన బిడ్డ శివప్రసాదరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, సర్పంచ్ కొంగలేటి గ్రేస్ దేవానంద్, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, కోఆప్షన్ షేక్.గఫార్, గుంటు అజయ్, తాల్లూరి నగేష్, గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, బత్తుల వెంకటసుబ్బయ్య, కాలూరి రమణయ్య, ఇమ్రాన్‌ఖాన్, ముజాయిద్, గొంగటి పోలిరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

గొల్లపల్లి, కేసినేనీపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మండలంలోని గొల్లపల్లి,కేశినేని గ్రామాల్లో వైసిపి అభ్యర్థి తాటిపర్తి చంద్ర శేఖర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నిక ప్రచార కార్యక్రమంలో వైసిపి నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో ప్రజలు పూలతో స్వాగతం పలికారు. అనంతరం గడప గడపకి వైసిపి పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. వైపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు ఒక ఓటు,ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి ఒక ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు కోట్ల సుబ్బారెడ్డి,పార్టీ కన్వీనర్ సింగిరెడ్డి పొలిరెడ్డీ,ఎల్లారెడ్డి, యేసొబు, మరికొందరు నాయకులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం బాబు ష్యూరిటి భవిషత్ గ్యారెంటీ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మండల కేంద్రంలో బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం మండల పార్టీ కన్వీనర్ మేకల వలరాజ్, నియోజక వర్గ తెలుగుదేశం అభ్యర్థి గూడూరి ఏరిక్షన్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి,వై పాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఏరిక్షన్ బాబు కుమార్తె చెల్సియా ప్రచారంలో చూరుకా పాల్గొన్నారు. ఒక ఓటు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి అయిన మాగుంట శ్రీనివాసులు ఒక ఓటు, వై పాలెం నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఏరిక్షన్ బాబుకు ఒక ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. చంద్ర బాబు హయాంలో అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం సీని యర్ నాయకులు మన్నె రవీంద్రా,మోటకట్ల శ్రీనివాస రెడ్డి, కొండలు, సీతయ్య, అల్లుర రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు రెండు సెంట్లు స్థలం ఇస్తాం

కొండేపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలం జయవరం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. జయవరం గ్రామానికి చెందిన బొడ్డు సాల్మన్ రాజు, ఎర్రజర్ల రవికుమార్, ఆంజనేయులు, కొమ్ము సురేంద్ర, కల్లగుంట కృష్ణ, వారికి చెందిన 20 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడీ తెలుగుదేశం పార్టీలో చేరారు, వారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య కండు వాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. కొండేపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జయవరం గ్రామంలో అన్ని వర్గాల నుండి ఈరోజు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు అన్నారు. 2014 నుండి 2019 తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జయవరం గ్రామంలో కోటి 80 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్లు నిర్మించామని తెలిపారు. అలాగే ఎన్టీఆర్ కాలనీకి కూడా కోటి రూపాయలు మంజూరు చేయించామని చివరలో ఎన్నికల కారణంగా ఆ పనులు నిలిచాయని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు అవుతున్న ఆ పనిని ఇంకా పూర్తి చేయలేదని అన్నారు. కృష్ణ నీళ్లను జయవరం గ్రామానికి అందించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఈ గ్రామంలో ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఎస్టీలకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో కూడా వివక్ష చూపించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలలోని నిరుపేదలకు రెండు సెంట్ల స్థలంలో ఇల్లు కట్టిస్తామని తెలిపారు. బిజెపి జనసేన టిడిపి ఓటమిలో ఏర్పడే ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును మారుస్తుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు మహిళా శక్తి పథకం ద్వారా ప్రతినెల 1500 మీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని అన్నారు. ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున తల్లికి వందనం అనే పథకం ద్వారా అందజేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ప్రతి నాలుగు నెలలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టంగుటూరు మండల అధ్యక్షులు కామని విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ధర్నాసి బ్రహ్మానందం, టంగుటూరు మండల బిజెపి నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రాయల్ విద్యార్థుల విజయ దుందుభి

విశాలాంధ్ర - మార్టూరు : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మార్టూరు రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారని కళాశాల డైరెక్టర్ వీరగంధం శ్రీనివాసరావు తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో దిలీప్470కి గాను 465మార్కులు, బైపీసీలో బి.సౌమ్యశ్రీ 440 గాను 406మార్కులు, ఎంపీసీలో ఎం.దేవిశ్రీ 459 సీఈసీలో బి.అనూహ్య 500గాను 484 మార్కులు అదేవిధంగా డి రామలక్ష్మి సిఈసి 455 మార్కులు సాధించింది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో వెంకట పవన్ కుమార్1000గాను 980మార్కులు, బైపీసీలో కే.గాయత్రీ దేవి 1000గాను 906 మార్కులు, సాధించి ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులుమార్టూరు టౌన్ ఫస్ట్‌గా విజయదుందు మోగించినట్లు ప్రిన్సిపాల్ అంకమ్మ చౌదరి తెలిపారు. విద్యార్థిని విద్యార్థులను డైరెక్టర్ వీరగంధం శ్రీనివాసరావు ప్రిన్సిపల్, అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.

అండగా ఉండండి : సజ్జ హేమలత

విశాలాంధ్ర - చీరాల : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చేనేతలందరు తనకు అండగా నిలవాలని టీడీపీ సినియర్ నాయకురాలు సజ్జ హేమలత కోరారు. శుక్రవారం తొటవారిపాలెం బందారు నాగేశ్వరరావు కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సజ్జ హేమలత మాట్లాడుతూ చేనేత సమస్యల పరిష్కారం కోసం చేనేత మహిళనైన తనకు మద్దతుగా నిలవాలన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా చేనేతలు ఉంటే చేనేతలకు అవకాశం లేకుండా పోయిందని మరి చేనేతల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయన్నారు. చేనేతలందరు ఐకమత్యంగా మన ఓట్లు మనమే వేసుకుందామని చేనేతలను కోరారు. చేనేతల గొంతును ప్రస్తుత రాజకీయ పార్టీలు తొక్కేస్తున్నాయని చేనేత సమస్యల పరిష్కారం కోసం ఒకతాటిపైకి రావాల్సిన అవసరం వుందన్నారు. ఈ కార్యక్రమంలో జి.నాగమణి, ఎం.రమణ,ఏ.ప్రశాంత్ స్థానిక చేనేత మహిళలు పాల్గొన్నారు.

ఎన్నికల విధులకు మెడికల్ గ్రౌండ్స్‌లో మినహాయింపు కోరిన వారికి జీజీహెచ్‌లో పరీక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఎన్నికల విధులకు సంబంధించి మెడికల్ గ్రౌండ్స్‌లో మినహాయింపు కోరుకున్న సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షలు నిర్వహించి నివేదిక అందజేసినట్లు జి జిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్ తెలిపారు. 2024 సాధారణ ఎన్నికల విధులకు సంబంధించి మెడికల్ గ్రౌండ్స్‌లో మిన హాయింపు ఇవ్వాలని కోరుకున్న సిబ్బంది 45 మందికి మెడికల్ బోర్డు తగు పరీక్షలు నిర్వహించి నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారని శు క్రవారం ఉదయం 45 మందికి డాక్టర్ల బృందం పరీక్షలు నిర్వహించి తగు నివేదిక అందించామన్నారు. ఈ పరీక్షలని సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ హనుమంతరావు, మెడికల్ రికార్డ్ ఆఫీసర్ నరసింహారావు పర్యవేక్షించారు.

చీమకుర్తిలో రోడ్ ఆక్రమణల తొలగింపు

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తిలో శనివారం రోడ్డుపై ఆక్రమించుకున్న కోట్ల ముందు ప్రాంతాలను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారని, ఆదేశానుసారం చీమ కుర్తిలో ఇస్మాయిల్ బిర్యాని పాయింట్ నుంచి పైకి బైపాస్ వరకు ఉన్న ఆక్రమణలను తొలగించడం జరిగింది. బస్టాండ్ నుంచి ఇస్మాయిల్ సెంటర్ వరకు ఆదివారం నుంచి తొలగించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఈశ్వర్ రాజు తెలియజేశారు. ఈ తొలగింపు కార్యక్రమంలో టిపిబిఒ వెంకటేశ్వర్లు,బ్రహ్మారెడ్డి, సింగయ్య, చెన్నకేశవులు, కవిత, మురళి, సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో 'శ్రీ సరస్వతి' సంచలన ఫలితాలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఇంటర్ ఫలితాలలో స్థానిక శ్రీ సరస్వతి విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో సంచలన విజయాలను కైవసం చేసుకున్నట్లు విద్యాసంస్థల చైర్మన్ ఏవి రమణారెడ్డి పేర్కొన్నారు. కళాశాల ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశం మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ ఫలితాలలో 470 మార్కులు గాను 466 మార్కులతో స్టేటు టాప్ ర్యాంకులను ఆరుగురు విద్యార్థులు, బైపీసీ విభాగంలో 440 మార్కులు గాను 435 మార్కులతో స్టేట్ టాప్ ర్యాంకులలో ఒక విద్యార్థిని నిలిచారన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ లో 466 మార్కులను సిహెచ్ ఉదయ్ కిరణ్, ఏ వెంకట భాను ప్రకాష్, యు అజయ్ కుమార్, కె ప్రతిమ, కె హేమలత, ఎం భాను ప్రకాష్ సాధించారన్నారు. 470 మార్కులకు 466 మార్కులను ఆరుగురు విద్యార్థులు, 465 కు పైగా మార్కులను 11 మంది విద్యార్థులు, 464 మార్కులకు పైగా 18 మంది విద్యార్థులు, 460 పైగా 126 మంది విద్యార్థులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో ఆర్ బ్రెస్సి 440 435 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో కె సాయి కిరణ్ వెయ్యి మార్కులకు గాను 991 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఏవి రమణారెడ్డి, డైరెక్టర్లు ఏ గణేష్ రెడ్డి, ఏ గంగా శంకర్, సీఈవో సురేష్, డీన్స్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో 'శ్రీ హర్షిణి' విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర-ఒంగోలు : జూనియర్, సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీహర్షిణి విద్యార్థులు విజయభేరి మోగించారు. జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో అదకా.మధు కిరణ్, మాదాల వెంకట్రావు, బొమ్మిశెట్టి హర్షవర్ధన్ అను విద్యార్థులు 464 / 470 మార్కులతో కళాశాల మొదటి స్థానాన్ని సాధించారు. నంబూరి. మృదుల, రావి. యశ్విత, లెక్కల శివారెడ్డి, వంకాయపాటి జాన్ తేజ అను విద్యార్థులు463 /470 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు.బైపీసీ విభాగంలో కటారి హారిక, షేక్ కౌసర్ 429 /440 మార్కులతో కళాశాల మొదటి స్థానాన్ని సాధించారు, ఎంఇసి విభాగం నందు సున్న సుహాసి 468 /500 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు, సిఇసి విభాగం నందు అత్యాలా. రవీంద్ర 469 /500 మార్కులతో మొదటి స్థానాన్ని, సింగంశెట్టి సాయి దుర్గ, తొగరు. రవీంద్ర 467 / 500 మార్పులతో మొదటి స్థానాన్ని సాధించారు. 400 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 216. సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపిసి విభాగంలో లాం శరణ్య 983 /1000 మార్కులతో మొదటి స్థానాన్ని, పిజ్జా బేగం 980 /1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు, బైపీసీ విభాగము నందు ప్రియాంక 983 /1000 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు. సీనియర్ ఇంటర్ భాగంలో 900 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 115. ఈ సందర్భాన్ని పురస్క రించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్య క్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా సాధారణ విద్యార్థులతో జిల్లా, స్టేట్ స్థాయిలో మొదటి ర్యాంకులు సాధిం చటానికి కారణమైన ఉపాధ్యాయులకు, తల్లి దండ్రులకు, విద్యార్థులకు అభినందనలు తెలియ జేశారు. రాబోవు ఎంసెట్ పరీక్షలలో కూడా మంచి ర్యాంకులు సాధించాలని తెలియ జేశారు. సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డీన్ దాది ఆంజనేయులు కళాశాల ప్రిన్సి పాల్ కరణం నారాయణ, దివి రమేష్, శేఖర్ అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

ఇంటర్ ఫలితాలలో 'శ్రీ ప్రతిభ' ప్రభంజనం

విశాలాంధ్ర-ఒంగోలు : 2024 ఇంటర్ ఫలితాలలో శ్రీ ప్రతిభ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులు గాను 465 మార్కులతో రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో ఐదుగురు విద్యార్థులు, 464 మార్కులతో రాష్ట్రస్థాయిలో 4వ స్థానంలో ఒక విద్యార్థి, 463 మార్కులతో రాష్ట్రస్థాయిలో 5వ స్థానంలో ముగ్గురు విద్యార్థులు, 462 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఆరువ స్థానంలో ఎనిమిది మంది విద్యార్థులు, 461 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ఏడవ స్థానంలో నలుగురు విద్యార్థులు, 460 మార్కులతో రాష్ట్రస్థాయి ఎనిమిదవ స్థానంలో నలుగురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే బైపిసి విభాగంలో 440 మార్కులకు 431 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ఆరవ స్థానాన్ని సాధించాలన్నారు. అలాగే సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 986 మార్కులతో రాష్ట్ర ఏడవ స్థానాన్ని ఒక విద్యార్థి, 985 మార్కులతో రాష్ట్ర ఎనిమిదవ స్థానాన్ని ఇద్దరు విద్యార్థులు, 984 మార్కులతో రాష్ట్ర తొమ్మిదవ స్థానాన్ని ముగ్గురు విద్యార్థులు, 983 మార్కులతో రాష్ట్ర 10వ స్థానంలో నలుగురు విద్యార్థులు, 982 మార్పిలతో ఇద్దరు విద్యార్థులు, 980 మార్కులతో ఒక విద్యార్థి అత్యుత్తమ మార్కులు సాధించారు అన్నారు. అదేవిధంగా బైపిసి విభాగంలో 985 మార్కులతో స్టేట్ ఏడవ స్థానాన్ని, 983 మార్క్ లతో స్టేట్ 9వ స్థానాన్ని, 982 మార్కులతో స్టేట్ 10వ స్థానాన్నివిద్యార్థులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ పరీక్షలలో 82% జూనియర్ ఇంటర్ ఫలితాలలో 91% ఉత్తీర్ణత సాధించామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ విద్యార్థులను అభినందించారు.

15న విజేష్ రాజు పరిచయ కార్యక్రమం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజు పరిచయ కార్యక్రమం మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో నిర్వహించినట్లు బాపట్ల జిల్లా అధ్యక్షులు గంటా అంజి బాబు తెలిపారు. గ్రామంలోనే కాపు కళ్యాణ మండపంలో 15వ తేదీ ఉదయం 11 గంటల నుంచి ఈ కార్యక్రమం ఉంటుందన్నారు నియోజక వర్గంలోనే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరినీ ఆహ్వానించినట్లు తెలిపారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా ఎంపీ అభ్యర్థి జెడి శీలం పరిచయ కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరి ఆదినారాయణ, సంతనూతలపాడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పులిపాటి రాఘవులు, కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకులు స్వర్ణ కృష్ణయ్య, నాగులుప్పలపాడు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లూరు రమేష్, మద్దిపాడు మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు సిహెచ్ రంజిత్ కుమార్, నాగులుప్పలపాడు గ్రామం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు. వై వి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

బీఎన్‌ను ఆశీర్వదించండి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :

సంతనూతలపాడు నియోజకవర్గ కూటమి పార్టీ అభ్యర్థి బి ఎన్ విజయ్ కుమార్ ను గెలిపించాలని తెలుగుదేశం నాయకులు కోరారు. శుక్రవారం రాత్రి నాగులుప్పలపాడు లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పు వెంకటరావు మారేళ్ళ వెంకట్రావు, కట్టా చిరంజీవి నల్లూరి రవిబాబు బి ఎన్ విజయ్ కుమార్ గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల మేనిఫెస్టో లోని పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బి యన్ విజయ్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచార పత్రాలను అందించారు.

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా ప్రచారం

విశాలాంధ్ర-మార్కాపురం :

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు శుక్రవారం పట్టణంలోని 27వ వార్డులో మండలంలోని నాగులవరం గ్రామంలో తన విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. అన్నా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని మే 13వ తేది జరగనున్న పోలింగ్‌లో తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారని, అందులో భాగంగానే 500 కోట్ల రూపాయల నిధులతో మార్కాపురం మండలంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాలకోరిక అయిన పూలసుబ్బయ్యవెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను ముఖ్యంగా టన్నెల్‌ను పూర్తిచేసి జాతికి అంకితం చేయడం జరిగిందని అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రం పేద ప్రజల సంక్షేమం కోసం వైసీపీ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణ టీడీపీ ఉపాధ్యక్షురాలు సయ్యద్ మల్లిక అన్నా రాంబాబు సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆమెకు పార్టీ కండువా వేసి అన్నా ఆహ్వానించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, వైసీపీ పట్టణాధ్యక్షులు మునిసిపల్ వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్, బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పీఎల్‌పి యాదవ్, 27వ వార్డు కౌన్సిలర్ నగేష్, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి, మునిసిపల్ కౌన్సిలర్లు ఎస్‌కె షెక్షావలి, ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ మగ్బుల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపిలోకి చేరికలు

విశాలాంధ్ర - కర్లపాలెం :

మండలంలోని తిమ్మారెడ్డిపాలెంకు చెందిన రెడ్డి సామాజికవర్గం నుండి పిట్ల వసంతరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు వైసిపి నుండి టీడీపిలోకి చేరారు.నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ పార్టీ కండువాను కప్పి వారిని పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో గంజరబోయిన వెంకట రెడ్డి,గంజిబోయిన ముసలా రెడ్డి, గంజరబోయిన రామిరెడ్డి,గంజరబోయిన శ్రీనివాసరెడ్డి, గంజరబోయిన వెంకయ్య స్వాములు రెడ్డి,గంజరబోయిన నాగేశ్వరరెడ్డి, గంజరబోయిన చిన కొండలరెడ్డి,దొంతిరెడ్డి హరిబాబు రెడ్డి, దోమ నాగేంద్ర రెడ్డి,దోనే జయరామి రెడ్డి,పిట్టల ఏడుకొండల రెడ్డి, గంజిబోయిన సుబ్బారెడ్డి,గంజిబోయిన ఏడు కొండల రెడ్డిలు ఉన్నారు.

నన్ను ఆదరించండి

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల

విశాలాంధ్ర-మార్కాపురం : మే 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ఓటర్లను కోరారు. ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డితో పాటు తన విజయాన్ని కాంక్షిస్తూ కందుల శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో అభివృద్ధి ఏ మాత్రం జరగలేదని, ముఖ్యంగా వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయకుండా జాతికి అంకితం చేయడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. జగన్ హయాంలో నిత్యవసర వస్తువుల ధరలన్నీ ఆకాశాన్ని అంటాయని, దీంతో సామాన్య ప్రజలు కొనుగోలు చేయలేక అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అవినీతి, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతం పెరిగిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో శ్యాండ్, ల్యాండ్, మద్యం మాఫియా3 పరిపాలన కొనసాగిస్తుందని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి జగన్ అసమర్థ విధానాల వలన అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్నారని రాష్ట్రంలో చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయడంతో పాటు మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా చేయడం జరుగుతుందని నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ఎస్కె మౌలాలి, దూదేకుల మస్తానయ్యలు పాల్గొన్నారు.

జాతీయ ఉద్యమ నాయకుల చిత్రపటాలను పక్కన పెట్టారు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఎలక్షన్ కోడ్ అమలు నేపథ్యంలో ఉప్పుగుండూరులోని పంచాయతీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. గ్రామంలోనే పంచాయతీ కార్యాలయంలో దాతలు సమకూర్చిన జాతీయ నాయకుల చిత్రపటాలను గోడ పై ఏర్పాటు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలతో పాటు కొందర పలువురు జాతీయ నాయకుల చిత్రపటాలు ఉన్నాయి. వీరితోపాటు పలువురు మాజీ ముఖ్యమంత్రుల చిత్రపటాలను ఎక్కడ ఏర్పాటు చేశారు. అయితే ఎన్నికల కోడ్ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రుల చిత్రపటాలను తొలగించాల్సి ఉంది. ఈ క్రమంలోనే అధికారులు వారి చిత్రపటాలతో పాటు జాతీయ నాయకుల చిత్రపటాలను సైతం తొలగించారు. దీంతో పలువురు గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జాతీయ నాయకుల చిత్రపటాలను యథావిధిగా పంచాయతీ భవనంలోనే సమావేశ మందిరంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ప్రచార రథాన్ని ప్రారంభించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రచార చైతన్య రథంను శుక్రవారం దోర్నాల్లో టిడిపి నాయకులు ప్రచార రథాన్ని ప్రారంభించారు. దోర్నాలలో తెలుగు దేశం పార్టీ ఆఫీసు నుండి పూజలు చేసి జెండా ఊపి మండల పార్టీ అధ్యక్షుడు యేర్వ మల్లికార్జున రెడ్డి ప్రారంభించారు. ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు జిందాబాద్ అంటూ ప్రచార చైతన్య రథం ప్రారంభం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి వీరారెడ్డి బట్టు సుధాకర్‌రెడ్డి, ఈదర మల్లయ్య, దొడ్డ శేషాద్రి, పి చంటి, దేసు నాగేంద్రబాబు, కొప్పుల సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమ పాలనకే తిరిగి పట్టం కట్టండి

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ

విశాలాంధ్ర-కనిగిరి : ప్రజా సంక్షేమ పాలనకే పట్టం కట్టాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణంలోని నాల్గవ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న తిరిగి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు .ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ , ఏఎంసీ చైర్మన్ చింతకుంట్ల సాల్మన్ రాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, గోవర్ధన్ రెడ్డి, మాణిక్యాలరావు, బిసి రెడ్డి పిచ్చిరెడ్డి , జెడ్పిటిసి కస్తూరి రెడ్డి , రాష్ట్ర హెల్త్ బోర్డ్ సభ్యులు డాక్టర్ పెరుగు మురళి తదితరులు పాల్గొన్నారు.

ఉగ్ర నరసింహారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం శంఖారావం - సూపర్ సిక్స్ పథకాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ముప్పాళ్ళపాడు పంచాయతీలో గల రామాయపల్లి గ్రామంలో క్యాలెండర్లు పంపిణీ చేసి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు ఒంగోలు పార్లమెంట్ ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య,గాయం రామిరెడ్డి,కందుల వెంకట సుబ్బారెడ్డి, ముప్పా రంగసాయి యాదవ్,బ్రహ్మంగౌడ్,సాని కొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, గాయం కృష్ణారెడ్డి,గంగిరెడ్డి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

అశోక్ రెడ్డి కృషితోనే గిద్దలూరు అభివృద్ధి

ఇంటింటి ప్రచారంలో ముత్తుముల పుష్పలీల

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి అశోక్ రెడ్డి కృషితోనే సాధ్యమైందని వారి సతీమణి ముత్తుముల పుష్పలీల ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గిద్దలూరు పట్టణం, 7వ వార్డులోని మాదు కొలాయిల వీధి, షాజ్ బజారు, పూసల బజారు, మోహన్ నగర్ లలో ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెల ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతీ నెల 1500, తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతీ విద్యార్థికి యేటా 15 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యేటా ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని అన్నీ వర్గాలకు లబ్ధి చేకూర్చుస్తాయన్నారు. పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, జనసేన, బీజేపీ నాయకులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

దద్దాలను భారీ మెజార్టీతో గెలిపించండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి జగనన్నను మరల సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మిట్టపాలెం గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ను మరియు ఒంగోలు వైకాపా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు,ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.సంక్షేమ పథకాలు అందరికి అందాలంటే వైసీపీని గెలిపించాలన్నారు. సీఎం జగన్ చేసిన మేలులను చూసి ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి,సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి,వైస్ సర్పంచ్ వెంకటరెడ్డి,ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ కత్తి రాజారావు, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి,ఏఎంసి మార్కెట్ యాడ్ డైరెక్టర్ మరియు వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ కస్తాల బాలాజీ,గురు ప్రసాద్, మరియు తదితర వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు

విశాలాంధ్ర-పీసీపల్లి : టీడీపీ జనసేన బిజెపి కూటమి అమలుచేయనున్న సూపర్‌సిక్స్ పథకాల ద్వారా రాష్ట్రంలో పేదలకు మేలు చేకూరుతుందని మండల టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని శంకరాపురం మూలేవారిపల్లి తలకొండపాడు ఎస్సీ కాలనీ కోస్టాలు గ్రామాలలో 'శంఖారావం' కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న దుష్ట పాలనను అంతమొందించి ప్రజలకు మెరుగైన పాలన టీడీపీ-జనసేన బిజెపి కూటమితోని సాధ్యమన్నారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్, కలలకు రెక్కలు పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

విశాలాంధ్ర-ఒంగోలు : ఉపాన్ హాస్పిటల్, యశోద హాస్పిటల్స్ వైద్య బృందం అరుదైన శస్త్ర చికిత్స చేసి ఓ వ్యక్తి ప్రాణాలను నిలిపారు. ఒంగోలులోని ఉపాన్ హస్పటిల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైద్య బృందం శస్త్ర చికిత్సకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. ఉపాన్ హాస్పిటల్, యశోద హాస్పిటల్స్ క్రిటికల్ అయోర్టిక్ డిసెక్షన్ ఉన్న రోగికి విజయవంతమైన చికిత్సను ప్రకటించినందుకు సంతోషిస్తున్నట్లు పేర్కొన్నారు. విశ్వనాథ శర్మ తీవ్రమైన గుండె నొప్పితో ఉపాస్ ఆసుపత్రిలో చేరారు. ఉ పాన్ ఆసుపత్రిలో డా. శ్రీధర్ చివుకుల విశ్వనాథ శర్మను పరీక్షించి ప్రాణాంతకరమైన ఏ అయోర్టిక్ డిసెక్షన్గా గుర్తించారు. ఆవశ్యకతను గుర్తించి, ఉపాస్ హాస్పిటల్ వెంటనే శ్రీ శర్మను యశోద హాస్పిటల్స్ సోమాజిగూడకు రిఫర్ చేసింది. అక్కడ అతను డాక్టర్ సత్య శ్రీధర్ కాలే సంరక్షణలో ఉన్నాడు. యశోద హాస్పిటల్స్లోని మల్టీస్పెషాలిటీ బృందం రోగ నిర్ధారణను నిర్ధారించి 24 గంటల్లో శస్త్రచికిత్స చేసింది. విజయవంతమైన శస్త్రచికిత్స మిస్టర్ శర్మ జీవితాన్ని కాపాడింది. ప్రస్తుతం అతను ఆరోగ్యంగా ఉన్నారని తెలియజేశారు.

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చూపిన ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-కనిగిరి : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కనిగిరి ఎమ్మెస్సార్ బాలికల కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం లో అంపాబత్తుని తేజస్విని 470 మార్కులకు 465 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. సీఈసీ గ్రూప్లో ఈర్ల భూలక్ష్మి 500 మార్కులు గాను 452 మార్కులు సాధించి కనిగిరి టౌన్ టాపర్ గా నిలిచింది. ఇంకా 30 మంది విద్యార్థులు 400 మార్కులపైగా సాధించారు.ఇంటర్ రెండో సంవత్సరం ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం లో షేక్ సమీరా 980 మార్కులు సాధించింది. బైపీసీలో వీరంరెడ్డి భాను రెడ్డి 968 మార్కులు, సీఈసీలో ఈర్ల శ్రీలత 921 మార్కులు సాధించింది. సీనియర్ ఇంటర్లో ఈరోజు మంది విద్యార్థులు 900 మార్కులు పైగా సాధించటం విశేషం. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థినిలకు ఎమ్మెస్సార్ కళాశాల చైర్మన్ మాగుంట శ్రీనివాసరెడ్డి ,మాగుంట రాఘవరెడ్డి , సలహాదారులు కృష్ణారెడ్డి చరవాణిలో విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ టి వెంకటరెడ్డి అధ్యాపకులు విద్యార్థినిలకు మిఠాయిలు పంచి అభినందనలు తెలిపారు.

కరణంకు తులసినగర్ వాసుల మద్దతు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలంలోని కావూరివారిపాలెం గ్రామ పంచాయితీలో తులసినగర్‌లోని గ్రామ నివాసులు రామకృష్ణా పురంలోని వైకాపా కార్యాలయంలో చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణ మూర్తిని, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌లను కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు.రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైకాపా విజయానికి కృషి చేస్తామన్నారు. వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి అందిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించాలన్నారు.కలిసికట్టుగా పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మారెడ్డి, దేవేంద్ర రెడ్డి,రాజారెడ్డి, వంశీ,సుబ్బారెడ్డి,యువకులు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జాగ్రత్తలు పాటిస్తూ సముద్ర స్నానం చేస్తే ఎంతో ఆహ్లాదంగా ఉంటుందని చీరాల రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ అన్నారు. మండలంలోని వాడ రేవు,రామాపురం సముద్ర తీర ప్రాంతాలకు అధిక సంఖ్యలో సముద్ర స్నానాలకు తరలి వచ్చిన యాత్రికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సముద్రంలో లోతుకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలతో సముద్ర స్నానం చేయాలని తెలిపారు. వృద్ధులు, స్త్రీలు,పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని పోలీసు వారి సూచనల మేరకు స్నానాలు చేసి ప్రమాదాల బారినపడకుండా ఉండాలన్నారు. మెరైన్ పోలీసు సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈపురు పాలెం ఎస్సై ఎం.వి శివకుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విజేత కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి విజేత ఐఐటీ మరియు నీట్ అకాడమీ విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు సాధించి సత్తా చాటారు. బైపీసీ జూనియర్ ఇంటర్‌లో సయ్యద్ అస్రిన్ 435/440మార్కులు సాధించి స్టేట్ మొదటి ర్యాంక్ సాధించి కనిగిరికి గర్వకారణం గా నిలిచినది. అలాగే జూనియర్ బైపీసీ లో షేక్ నజ్మా 433/440 మార్కులు సాధించి స్టేట్ మూడవ ర్యాంక్ సాధించడం జరిగినది. జూనియర్ ఎంపీసీ లో గడ కీర్తన 464/470మార్కులు సాధించి స్టేట్ మూడవ ర్యాంక్ సాధించడం జరిగినది. ఈ విధంగా జూనియర్ విభాగంలో ఎంపీసీ, బైపీసీ నందు విజేత అకాడమీ విద్యార్థులు స్టేట్ ర్యాంక్‌లు సాధించారు. ఎంపీసీ సీనియర్ ఇంటర్ నందు బీవీఎస్ మారుతీ 987/1000 మార్కులతో స్టేట్ ఐదవ ర్యాంక్ కైవసం చేసుకోవడం జరిగినది. సీనియర్ బైపీసీ నందు 974/1000 మార్కులతో టౌన్ టాప్‌గా విజేత విద్యార్థులు నిలిచారని కళాశాల కరెస్పాండెంట్ పసుపులేటి అరుంధతి, ప్రిన్సిపాల్ వేముల శ్రీరాములు, డైరెకర్ మాధవ, వలిలు తెలిపారు. అత్యధిక మార్కులు ను సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం మరియు సిబ్బంది అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - మార్టూరు : విద్యుత్ మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మార్టూరు రాజుపాలెం ద్రోణాల సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ ఇంజనీర్ నన్నపానేని శ్రీనివాసరావు తెలిపారు.మండలవిద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

మద్యపాన నిషేధం పేరుతో జగన్ రెడ్డి లక్ష కోట్లు లూటీ

- జగన్ రెడ్డి లక్షల కోట్లు అవినీతి చేయడం కోసమే మద్యం అమ్మకాల్లో డిజిటల్ పేమెంట్లను నిషేధించారు
- ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డిని విధుల నుంచి తొలగించాలి
- టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : మద్యపాన నిషేధం పేరుతో జగన్ రెడ్డి లక్ష కోట్లు లూటీ చేశారని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు ధ్వజమెత్తారు. స్థానికటిడిపి జిల్లా కార్యాలయంలో పత్రికా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి-జనసేన-బీజేపీ పార్టీ నేతలు మాట్లాడుతూ... మద్యపాన నిషేధంతో జగన్ లక్ష కోట్లు లూటీ చేశారు అని విమర్శించారు. కల్తీ మద్యంతో వేల మంది మహిళల మంగళసూత్రాలను తెంచిన వ్యక్తి జగన్ రెడ్డి అని దుయ్యబట్టారు. జే బ్రాండ్ల ద్వారా దోచుకున్న లక్షల కోట్ల డబ్బును కంటెనర్ల ద్వారా ఎన్నికలకు వైసీపీ నాయకులు తరలించారు అని విమర్శించారు. మద్యపాన నిషేధం అని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వమే మద్యం అమ్మేలా చర్యలు చేపట్టారు ఇది నిజం కాదా అని నిలదీశారు. 2020 లో క్రిసిల్ చేసిన సర్వే ప్రకారం ఏపీలో దాదాపు 34.5% మంది మద్యం సేవిస్తున్నారని తేలింది. 2021 లో నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వేలో కూడా ఏపీలో దాదాపు 31.4 శాతం మంది మద్యం సేవిస్తున్నారని స్పష్టం అయ్యింది. మద్యపాన నిషేధంపై హామీ ఇచ్చిన జగన్ రెడ్డి నేటికీ ఒక్క డీ- అడిక్షన్ సెంటర్ ని కూడా ప్రారంభించలేదు అన్నారు. ఐదేళ్లలో మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిందే కానీ తగ్గిన ధాఖలాలు లేవు. మద్యం మాఫియా ద్వారా "జె గ్యాంగ్ " లక్ష కోట్లను అప్పనంగా కొట్టేసింది అని విమర్శించారు. జగన్ రెడ్డి లక్షల కోట్లు అవినీతి చేయడం కోసమే మద్యం అమ్మకాల్లో డిజిటల్ పేమెంట్లను నిషేధించారన్నారు.

వ్యాపారులకు అండగా టీడీపీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వ్యాపారులకు అండగా నిలిచి వారి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకునేది తెలుగుదేశం పార్టీ అని రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెదేపా, భాజపా, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపించాలని మద్దులూరి మాల కొండయ్య అన్నారు. స్థానిక మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్‌లో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యాపారులకు అండగా నిలిచేది ఎన్డీఏనే అని అన్నారు. వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చీరాల ఎన్డీఏ అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్యని విభిన్న ప్రతిభావంతులు కలిశారు. దివ్యాంగులకు రూ.6000 పెన్షన్ వృద్ధులకు, వితంతువులకు రూ.4000 పెన్షన్ వాగ్దానం చేసిన తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి బందు గురవయ్య, రమేష్‌ల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని గవినివారిపాలెం పంచాయితీ ఈగవారిపాలెంలో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠకు హాజరై మద్దులూరి మాలకొండయ్య,యువ నాయకులు గౌరీ అమర్నాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తెదేపా,భాజపా,జనసేన స్థానిక నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విస్తృతంగా గొట్టిపాటి ఎన్నికల ప్రచారం

కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - బల్లికురవ : వల్లాపల్లి గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఇంటింటికి వెళ్లి తెదేపా అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాలను వివరిస్తూ సమస్యలను తెలుసుకుంటూ మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి టి.కృష్ణ ప్రసాద్‌కు, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అవినీతి,అక్రమ దాడులు, అఘాయిత్యాలే తప్ప ఉపాధి,అభివృద్ధి ఊసే లేని వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడితేనే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందని,తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే పేదప్రజల సమస్యలను ఖచ్చితంగా పరిష్కరించే దిశగా ప్రణాళికలు ఉంటాయన్నారు. గతంలో గ్రామాల్లో జరిగే ఏ అభివృద్ధి కార్యక్రమానైనా ఎస్సీ కాలనీల నుండే ప్రారంభించే నూతన సంస్కృతికి శ్రీకారం చుట్టింది తెలుగుదేశం ప్రభుత్వమే. మాటల్లో కన్నా చేతల్లో దళిత సంక్షేమాన్ని సాకారం చేసిన తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఆర్థికంగానూ సామాజికంగానూ మైనార్టీలకు తీరని అన్యాయం జరిగిందని తెదేపా మైనార్టీల రక్షణ సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని మైనారిటీల భద్రత కల్పిస్తామని,సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-(త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు స్థానిక యాన్నెస్పి కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా స్థానిక యన్నెస్పి డీఈతో రైతులు చరవానితో సంభాషించారు. తమ సమస్యను అధికారులకు వెళ్ళబుచ్చు కున్నారు.ఎన్ని ఏళ్లుగా ఇలాంటి నీటి సమస్య తమ గ్రామాలకు సంభవించిందని అన్నారు. ముడివేముల మెజరు తూములు 4 అడుగుల ఎత్తులో వుండటం వలన నీటి ప్రవాహం అధికంగా వున్నప్పుడే నీరు ఎక్కుతుందని తెలిపారు. దీనికి స్పందించిన అధికారులు ఒంగోల్ చేరేవరకు నీటిని ఎవ్వరికీ ఇవ్వలేమని సమాధానం ఇచ్చారు. కేవలం అధికారులు గుర్తించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు మాత్రమే ఇస్తామని అధికారులు సమాధానం ఇవ్వడంతో రైతులు ఆక్రోశానికి గురయ్యారు. నీరు లేకే పశువుల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని తెలిపారు. కనీసం గృహాలలో వున్న నీటి మోటర్లకు కూడా నీరు రాక నిలిచిపోయాయి అని తెలిపారు. వున్న నీటి కుంటలను నిపితే కొంత మేర నీటి సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు. తమ గ్రామాల పరిసర ప్రాంతాల్లో వున్న కుంటలకు నీరు ఇవ్వకపోతే అన్ని గ్రామాల రైతులు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి డి శ్రీనివాస్, రైతు సంఘం నియోజక వర్గ కార్యదర్శి బాణాల రామయ్య, వెంకట నారాయణ, బాబు రావు, వెంకట నారాయణ, రైతులు పాల్గొన్నారు.